# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
**తేదీ : 22 సెప్టెంబర్, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : దివ్యాంగుల పెన్షన్ రూ. 5,000లకు పెంచాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

రాష్ట్ర జనాభాలో 4% అంటే సుమారు 20 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. ఆర్థిక చేయూత అందక అనేకమంది దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. వీరి అభివృద్ధికోసం చేసిన చట్టాలు అమలు జరగడం లేదు. దివ్యాంగులపై జాలితో కాకుండా వారి హక్కులను గౌరవించి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. వీరిలో 5.5 లక్షల మందికి మాత్రమే పెన్షన్ అందుతుంది. పెన్షన్ అందుకుంటున్నవారిలో కూడా 60% మందికి రూ. 1,000లు మాత్రమే అందుతుంది. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఈ పెన్షన్‌ను రూ. 5,000/–లకు పెంచాలని దివ్యాంగుల సంఘాలు కోరుతున్నాయి. అదే విధంగా ఒక ఇంటికి ఒక పెన్షన్ అనే పద్ధతిని రద్దు చేసి దివ్యాంగులకు చేయూతనివ్వాలి. దివ్యాంగులదరికీ అంత్యోదయ కార్డులు, ఆహార భద్రత కార్డులు మంజూరు చేయాలి. దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి. వివిధ డిపార్టుమెంట్లలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలి. దేశవ్యాపితంగా చెల్లుబాటు అయ్యే విధంగా యుడి ఐడి కార్డులను మంజూరు చేయాలి. వీటితోపాటు దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. బడ్జెట్‌లో వీరికి కేటాయించే నిధులను 5%నికి పెంచాలి. వారికి వాహనాలు మంజూరు చేయాలి.

పై సమస్యల పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి